వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 22 సెప్టెంబర్ 2023

చంద్రబాబును విడుదల చేయాలి

కాకర్లవారిపల్లిలో పోస్టుకార్డులపై సంతకాల సేకరణ

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం కాకర్లవారి పల్లిలో చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసినందుకు నిరసన గా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. గురువారం ఇరు పార్టీ నాయకులు సమావేశమై చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అభ్యంతరాలు తెలుపుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా కక్ష సాధింపు చర్యగా అరెస్టులు చేశారని వారు ప్రశ్నించారు. 14 సంవత్సరాల పాటు సీఎం పదవిలో ఎంతో మేధస్సు ఉన్న 74 సంవత్సరాల పెద్దాయనను అరెస్టు చేసి అక్రమంగా కేసులు బనాయించడం సమంజసం కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన నాయకులు పార్టీలో పొత్తుతో వైసీపీని గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివయ్యనాయుడు, చెన్నైనాయుడు, రెడ్డి నాయుడు, జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు నిరసనలు...నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరు

మదనపల్లె, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ ఏఐ టియుసి కార్యదర్శి వర్రి సురేష్ కుమార్, మస్తాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న ప్పుడు పాదయాత్రలో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. 22న ధర్నా. 24న మానవ హారాలు, 25న కలెక్టర్‌కు వినతి, 26న ఆర్‌డి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరప్రసాద్, ఇంద్రాణి, సంజీవ, శ్రీనివాసులు, గోపాల్, వృద్విరాజ్, వాసు, సాంబశివనాయక్, శంకర్‌ప్రసాద్, శ్రీరాములు, నరసింహులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు డ్రైవర్లు దుర్మరణం

ట్రావెల్స్ బస్సు, లారీ ఢీ
40మందికి గాయాలు .... 10మంది పరిస్థితి విషమం

ప్రొద్దుటూరు నుంచి రామేశ్వరం బయలుదేరిన ట్రావెల్స్ బస్సు

క్షతగాత్రులు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు వాసులు

సంబేపల్లి సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని దేవపట్ల వడ్డేపల్లి వద్ద ట్రావెల్స్ బస్సు లారీ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో లారీ డ్రైవర్ బస్ డ్రైవర్ వెంకటనారాయణ 37 ఇరువురు డ్రైవర్లు సంఘటనా స్థలంలోని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు వివరాల మేరకు ప్రొద్దుటూరు జమ్మలమడుగు చెందిన 40 మంది ట్రావెల్స్ బస్సులో గురువారం రామేశ్వరం వెళ్తుండగా తమిళనాడు వైపు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న లారీ దేవపట్ల గ్రామం వడ్డేపల్లి సమీపంలో రాత్రి 9 గంటల సమయంలో ఢీకొనడంతో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు కాళ్లు చేతులు విరిగినట్లు డాక్టర్లు తెలిపారు లారీ క్యాబిన్లో మృతి చెంది ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను జెసిబి సహాయంతో పోలీసులు బయటకు తీశారు. క్షతగాత్రులను మూడు 108 అంబులెన్స్ ద్వారా రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు క్షతగాత్రుల రోదనలు వర్ణనాతీతం తీవ్రంగా గాయపడిన వారిని తిరుపతి కడపకు తరలిస్తున్నట్లు వైద్యులు తెలిపారు

చంద్రబాబు హయాంలో అభివృద్ధి
జగన్ హయాంలో తిరోగమనం

పులివెందులలో దీక్షలో కూర్చున్న తెదేపా నాయకులు

పులివెందుల, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :

తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేసిందని, ముఖ్యంగా సాంకేతిక అభివృద్ధిలో పరుగులు పెట్టిందని, అదే జగన్ హయాంలో మరో 2 దశాబ్దాలు వెనక్కి తిరోగమనం వైపు వచ్చామని విశ్రాంత సాయుధ సైనికుడు అన్నారు. నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో పులివెందులలోని తెదేపా కార్యాలయం నందు గురువారం 7వ రోజు నియోజకవర్గ సీనియర్ నాయకులు దాదాపు 30మంది రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వైకాపా తీరు గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జోగిరెడ్డి, సీనియర్ నాయకులు సిద్దారెడ్డి, పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, లింగాల మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, సింహాద్రిపురం మండల సీనియర్ నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, వేంపల్లె మండల నాయకుడు ఏమిరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్లు తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, ఆయా మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, మైనార్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్‌బాషా, జిల్లా తెదేపా కార్యదర్శి నల్లగారి భాస్కర్‌రెడ్డి, ఖాసిం, రవి, దేవి, లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

బ్యానర్లకే పరిమితమైన జనసేన : పులివెందులలో జనసేన పార్టీకి చెందిన వారు 7వ రోజు రిలే నిరాహార దీక్షలో ఎవరు పాల్గొనలేదు. మొత్తానికి రెండు రోజుల పాటు జనసేన నాయకులు పాల్గొన్నారు. జనసేన నుండి ప్రాతినిధ్యం కరువు అవగా కేవలం బాబు వెంట మేము అన్న బ్యానర్లు మాత్రమే రెండు, మూడు పెట్టారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి మహిళా నేతల నిరసన దీక్షలు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో గురువారం మాజీ కౌన్సిలర్ పల్లా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో టిడిపి మహిళా నేతలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. చంద్రబాబు మచ్చలేని నాయకుడని ఎలాంటి తప్పు చేయకపోయినా అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు తక్షణమే బెయిల్‌పై విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం దీక్షలో పాల్గొన్న మహిళ నేతలకు మాజీ కౌన్సిలర్ నూర్జహాన్ మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన చంద్రన్న ను వెంటనే విడుదల చేయాలని అలాగే ఆయన సతీమణి భువనేశ్వరికి మనోధైర్యం ప్రసాదించా లని ఆకాంక్షించారు. దీక్షలో పాల్గొన్న మహిళలందరికీ పసుపు, కుంకుమ, చీర సార ఇచ్చి సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలలో మాజీ కౌన్సిలర్ కుంటుమల్ల లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్ నూర్జహాన్, గంటెం విమల, 19వార్డు యువత మరియు దండే సావిత్రి, మున్ని, బండి వెంకట సుబ్బులు, వరద జయ భారతి, కుంటుమల్ల ప్రవీణ రాజుపాలెం మండల టిడిపి మాజీ అధ్యక్షుడు మెట్టుపల్లి ప్రభాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఓటరు జాబితాకు సహకరించండి

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ విజయ్‌రామరాజు

కడప సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

జిల్లాలో స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని, పోలింగ్ స్టేషన్ల సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ఓటర్ల జాబితా పరిశీలనపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు జేసీ గణేష్ కుమార్, కడప నగర మేయర్ సురేష్ బాబు (వైకాపా ప్రతినిధిగా), కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ డిఆర్వో గంగాధర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో పోలింగ్ స్టేషన్ల చేర్పులు మార్పులు, తదితర సమస్యలపై వెంటనే తమకు తెలియజేయాలన్నారు. ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తి అయిందని, డెత్, షిఫ్టెడ్, రిపీటెడ్ ఓట్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించడం జరిగిందన్నారు. జిల్లాలో ఓటర్ జాబితాకు సంబంధించి అందిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలన చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేయాలన్నారు. జిల్లాలో డిలీట్ అయిన ఓట్లను బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ వారీగా పరిశీలించడం జరిగిందన్నారు. జంక్ ఓటర్లను పరిశీలిస్తున్నామని ఇంకా ఎక్కడైనా ఒకే డోర్ నెంబర్లో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహకారాలు అందించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం నియోజకవర్గాల వారీగా వివిధ అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ చర్చించారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.హరి ప్రసాద్ (తెదేపా), కానుగ దానం (బీఎస్పీ), జి. లక్ష్మణ్‌రావు (బిజెపి), ప్రసాద్ గౌడ్ (కాంగ్రెస్), డా.బి శ్రీనివాసులు (ఆప్) కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు ధర్మచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ జ్ఞానేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి

రాయచోటి, సెప్టెంబర్21,ప్రభాత వార్త:

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. రాయచోటి పట్టణం బోస్ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా టియన్‌యస్ యప్ ఐటిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుకు తొడుగా ఒక నియంత పై పోరాటం కోసం రాష్ట్ర ప్రజలు రోడ్లపైకి వచ్చి శాంతి యుతంగా నిరసన ర్యాలీలు చేస్తున్నారని ఆయన చెప్పారు. అక్రమ కేసు లతో తెలుగుదేశం భయపడదు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్త లకుపార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని రమేష్ కుమార్ రెడ్డి బరోసా ఇచ్చారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవ డం తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ముఖ్యమంత్రి పోలీసులను అడ్డు పెట్టుకొని పాలన సాగిస్తున్నదని వచ్చే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి ప్రగతిలో

వందశాతం లక్ష్యాలను సాధించండి

వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి

కడప సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

సుస్థిర అభివృద్ధి ప్రగతిలో వందశాతం లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ వి. విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయ వాడ నుంచి వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి... సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జగనన్న ఆరోగ్య సురక్ష, గ్రామవార్డు సచివాలయాల సేవలు, ఐసిడిఎస్ పథకాలు, జగనన్నకు చెబుదాం అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా. కే ఏస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఈ వీసికి కడప కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, జేసి జి. గణేష్ కుమార్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 10-19 మధ్య వయసున్న అడలసెంట్ గర్ల్స్ లో రక్తహీనతను నివారించడానికి అధికారులు బాధ్యతగా కృషి చేయాలన్నారు. అలాగే స్టెంటెడ్ చిల్డ్రన్, బరువు తక్కువ ఉన్న పిల్లల విషయంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల మేర చికిత్స అందించడంతో పాటు సమగ్ర పోషకాహారాన్ని ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని... మలేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని గ్రామ, మండల, పట్టణ స్థాయిలలో టీబి, లెప్రసీ కలిగిన వారిని గుర్తించి తగు చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయితీలు, పట్టణ ప్రాంతాలలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేటాయించాలని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామవార్డు సచివాలయ సేవలలో ఇచ్చిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో అలసత్వం ప్రదర్శించరాదని సూచించారు. మహిళా శిశుసంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు డిఆర్ఓ. గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ, హౌసింగ్, ఐ సీడీఎస్, ప్రాజెక్టు డైరెక్టర్లు ఆనంద్ నాయక్, కృష్ణయ్య, శ్రీలక్ష్మి, ఎస్ఎస్ ఏపీవో ప్రభాకర్ రెడ్డి, సీపీవో వెంకట్రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వీరన్న, జిల్లా వివసాయా అధికారి నాగేశ్వరరావు, డీఈవో రాఘవ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో డ్రైనేజీ కాలువ లేక ప్రజలు ఇక్కట్లు

– అధికారులకు చెంచువారిపల్లి గ్రామస్థులు మొర..

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండల పరిధిలోని జీవీపురం పంచాయతీలో ఉన్న చెంచువారిపల్లె గ్రామంలో డ్రైనేజీ కాలువ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా డ్రైనేజీ కాలువలు లేక గ్రామంలో గొడవలకు తావిస్తోంది. సంబంధిత ఉన్నతాధికారులు ఎండీవో విజయారావు, ఎంపీపీ , మండల స్థాయి నాయకులు చొరవ చూపి డ్రైనేజీ కాలువ పనులు చేపట్టి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యను పరిష్కరించకరపోతే గ్రామస్తులు పచ్చని పల్లెల్లో గొడవలు జరిగే ప్రమాదం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే ఇల్లు నిర్మించుకున్న వారు డ్రైనేజీ కాలువలకు అడ్డు చెప్పడంతో గ్రామస్థులు మధ్య విబేధాలు తారా స్థాయికి చేరే ప్రమాదం ఉందని ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి గ్రామంలో డ్రైనేజీ కాలువ పనులు చేపట్టి ప్రజల అవసరాలు తీర్చాలని గ్రామస్థులు అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. పాలకులు అధికారులు మా మొర ఆలకించి మా గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.

పోలీసు అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి 2లో

2వ విడత జరిగిన ఎంబిబిఎస్ కౌన్సెలింగ్ అడ్మిషన్లు రద్దు చేయాలి 2లో

2వ విడత జరిగిన ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ అడ్మిషన్లు రద్దు చేయాలి

– కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై.విష్ణుప్రీతంరెడ్డి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన ఎంబీబీఎస్ రెండో విడత కౌన్సెలింగ్‌ను రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. 54వేల ర్యాంకు వచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు రిజర్వేషన్ కేటగిరిలో సీట్లు కేటాయించి 62వేలు, 60 వేలుపై ర్యాంకు వచ్చిన విద్యార్థులకు ఓపెన్ కేటగిరిలో సీట్లు కేటాయించడం వలన చాలా మంది రిజర్వేషన్ కేటగిరిలో సీట్లు పొందాల్సిన విద్యార్థులు నష్ట పోయారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్తులకు అన్యాయం జరిగిందని కలెక్టరుకు తెలిపారు. సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధంగా మొదటగా ర్యాంకు సాధించిన విద్యార్థులకు కూడా రిజర్వేషన్ కేటగిరిలో సీట్లు కేటాయించి తరువాత ర్యాంకు వచ్చిన వవారికి కూడా ఓపెన్ కేటగిరిలో కేటాయించడం ద్వారా రిజర్వేషన్ ద్వారా సీట్లు పొందాల్సిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అన్యాయం జరిగిందని మొత్తం కౌన్సెలింగ్ పద్ధతిని కౌన్సెలింగ్ రద్దు చేసి మళ్లీ కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరారు. కలెక్టరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధురెడ్డి, ఆలీఖాన్, పుల్లయ్య, శివ, ఖాదర్‌ఖాన్, ఇండ్లూరి కృష్ణారెడ్డి, మామిళ్ల బాబు, శ్రీనివాసులు, చంద్ర,ఫరూక్, శంకర్ పాల్గొన్నారు.

కొండాయపల్లెలో వినాయక ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

కడప నగరం 6వ డివిజన్ నాలుగో రోడ్డు రామాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ డివిజన్ ఇన్‌ఛార్జి సుధాకర్ నాయుడు, శివకృష్ణ, విగ్రహదాత నవీన్‌కుమార్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా వరసిద్ధి వినాయక ఉత్సవాలు తమ వీధి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ఉత్సవ ఆర్గనైజర్లు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

నగరంలోని పలు ప్రాంతాల్లోని వినాయక ఉత్సవాల్లో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి విఎస్.అమీర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలంఖాన్‌పల్లె తెదేపా సీనియర్ నాయకుడు లక్ష్మీరెడ్డి, దురాప్రసాద్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కడప నగర ఉపాధ్యక్షులు 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య ఆహ్వానం మేరకు వారు పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్య కమాల్లో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా స్థానిక నగర పరిధిలోని గూడూరు వక్కలపేటలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న దానం చేశారు. ఆర్గనైజర్లు నాగేంద్ర, నాగ సుబ్బయ్య, పవన్, పవన్ సాగర్‌లు మాట్లాడుతూ ఇక్కడ 3వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహి స్తున్నామన్నారు. ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నరేష్, మనోజ్, రాము, హరి, శర్మ పాల్గొన్నారు.

సాయిపేటలో వినాయక చవితి ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

నగర శివార్లలో ఉన్న సాయిపేట ఆటోస్టాండ్ వద్ద వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆర్గనైజర్లు ప్రకాష్, గోపాల్, అనిల్, మంజునాథ్, అశోక్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నిదానాల్లో కెల్లా అన్నదానం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, సూర్య ప్రకాష్, బన్నీ, కేశవ్, తేజేష్, వరప్రసాద్, యోగా, మోహన్, కల్యాణ్, కార్తీక్, రవి, సింహం, మహిళలు, యువకులు, పిల్లలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మాచుపల్లె బస్టాండ్‌ను పునర్నిర్మించాలని వినతి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

కడప నగరం 26వ డివిజన్ పరిధిలోని మాచుపల్లి బస్టాండుతో పాటు మరుగుదొడ్లను పునర్నిర్మాణం చేయాలని మాచుపల్లి బస్టాండు చుట్టుపక్కల గ్రామాల ఎద్దలు, వైఎస్ఆర్‌సీపీ సిద్దవటం మండలం కన్వీనర్ నీలకంఠరెడ్డి, సిద్దవటం వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి ప్రజలు, నగర మేయర్ కె.సురేష్‌బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్‌లకు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దవటం మండలం చుట్టుపక్కల 40 గ్రామాల ప్రజల సౌకర్యార్థం కోసం మాచుపల్లి బస్టాండ్‌లో బస్సు షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. బస్టాండులో మరుగు దొడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి రోజుకు సుమారు రెండు వేలకు పైగా జనాభా కడపకు వస్తుంటారని వీరిలో స్కూల్ చిన్నారులు, కాలేజీ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారన్నారు. పురాతన బస్‌షెల్టర్ పడిపోయినప్పటి నుంచి మరుగుదొడ్లులేక నిల్చోడానికి బస్ సెల్టర్ లేక ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు ఎదుర్కొంటునారన్నారు. కావునా తమరు కనికరించి మూచుపల్లి బస్టాండులో బస్ సెల్టర్ పునర్ నిర్మించి మరుగు దొడ్లను కట్టించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని వారు కోరారు. అనంతరం కమిష నర్ సానుకూలంగా స్పందించినందుకు సిద్దవటం మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, నాగసుబ్బారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, యానాద్‌రెడ్డి, అయ్యవార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన వినాయక నిమజ్జనం

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త

కడప నగరంలోని విజయ దుర్గా కాలనీలోని 4వ రోడ్డులో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని 4వ రోజు సందర్భంగా ఘనంగా నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు గోవిందు నాగరాజు, సంగినాదం ఆంజనేయులు, ఏసీ కొండారెడ్డి, అడ్వకేట్ రాఘవరెడ్డి, రాధాకీష్ణ, సీఆర్ఐ సునీల్ జయంత్, జయరామిరెడ్డి, రాజారెడ్డి, గణేష్, సుబ్బరాయుడు, విజయ దుర్గాకాలనీ వాసుల ప్రజలు, మహిళలు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాకు 10 ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు

వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్

రాయచోటి, సెప్టెంబర్21,ప్రభాత వార్త:

వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకము కింద అన్నమయ్య జిల్లాకు 10 ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ జెడి చంద్రానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ప్రాసెసింగ్ యూనిట్‌కు సంబంధించి యూనిట్‌లో 50శాతం లేదా రెండు లక్షలు ఏది తక్కువ అయితే అది సిఫారసు చేసి డిబిట్ మోడ్ ద్వారా అమలు చేయబడుతుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా ఎమ్‌పానల్మెంట్ అయిన కంపెనీల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో రామసముద్రం,మెలకల చెరువు,లక్కిరెడ్డిపల్లెచ గాలివీడు, చిన్నమండెం, మండలాలలో ఏపీడియంసి ద్వారా నడపబడుతున్నా ఎఫ్‌పీఓ లను గుర్తియడం జరిగిందన్నారు. లబ్దిదారులు ఎఫ్‌పిఓ సభ్యులై ఉండాలన్నారు.

అమ్మాయి మిస్సింగ్ పై కేసు నమోదు

వీరబల్లి , సెప్టెంబర్21,ప్రభాత వార్త:

మండలంలోని పెద్దివీడు గ్రామం రెడ్డివారి పల్లెకు చెందిన తాటిగుట్ల మాదవీలత,అనే 23 సంత్సరాల అమ్మాయి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఈ నెల 15వ తేదీన స్వగ్రామమైన పెద్దివీడుకు వచ్చిందని కానీ 19వ తేదీన రాత్రి ససమయంలో ఇంటిలో ఎవరికీ తెలపకుండా రాయచోటి రాజుల కాలనీకి చెందిన వంశీ మోహన్ రెడ్డి అను అతనితో వెళిందని అమ్మాయి తండ్రి బసిరెడ్డి స్థానిక పోలీసు స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సఐ ఒక ప్రకటనలో తెలిపారు.

మండల కేంద్రంలో రద్దయిన రైళ్లు

నందలూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త

గుంతకల్ డివిజన్‌లోని నందలూరు మండల రైల్వేకేంద్రంలో రోజు తిరిగే అర్కోణం నుంచి కడపకు(06401), కడప నుంచి అర్కోణం(06402) రైలు, తిరుపతి నుంచి హుబ్లీకి (07678) వెళ్లు రైళ్లు రోజు నందలూరు మీదుగా తిరిగే రైలు ఈనెల 22 నుండి 30వ తేది వరకు రద్దు చేయడం జరిగిందని అసిస్టెంట్ ట్రైన్ మేనేజర్ ఎ.సురేష్‌రెడ్డి తెలిపారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

దండువారిపల్లె వినాయక లడ్డు రూ.56 వేలు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం ఎద్దుల వారిపల్లె పంచాయతీ దండువారిపల్లెలో నిర్వహించిన వినాయక లడ్డు ప్రసాదం రూ.56వేలు ధర పలకడం విశేషం. దండు వారిపల్లె గ్రామంలో ప్రతి ఏటా వినాయక చవితి పండగను గ్రామస్థులతో వైభవంగా జరుపుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని వేలం పాట నిర్వహించగా గ్రామానికి చెందిన రుద్ర అన్నయ్య రూ.56వేలకు ప్రసాదాన్ని దక్కించుకున్నాడు. అనంతరం మంగళ వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ల మధ్య వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

ప్రతి గృహం పూర్తి చేయాలి

సంబేపల్లె, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

మండలానికి మంజూరైన ప్రతి గృహాన్ని సకాలంలో పూర్తి చేయాలని హౌసింగ్ ఈఈ వెంకట దాసు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబేపల్లె మండలానికి 476 కొత్త గృహాలు మంజూరైనట్లు తెలిపారు. ప్రతి గృహం పూర్తి చేయాలని తెలిపారు. పీఎంవై అవార్డులకు సంబంధశించి తెలిపారు. పూర్తి చేసిన ఇళ్లను ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తే అవార్డులకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ కోలా చంద్రశేఖర్, ఎంపీడీవో నరసింహులు, హౌసింగ్ ఏఈ శివ పాల్గొన్నారు.

పోలీసు అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

రాష్ట్రపతి, సుప్రీంకోర్టు సీజే, ప్రధాన మంత్రి, సీజే డీజీపీలకు ఫిర్యాదు చేసిన కాశీభట్ల సత్యసాయినాథ్‌శర్మ

కమలాపురం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

ఏపీ మాజీ సీఎం తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడపై అక్రమ కేసులు బనాయించిన సంబంధిత పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగు నాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్యనాయినాథ్‌శర్మ డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన కమలాపురంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్ర బాబునాయుడుపై సీఐడీ పోలీస్ అధికారులు వివక్ష ధోరణితో వ్యవహరించా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాలకుల నుంచి ఎంతటి ఒత్తిడిలునప్పటికీ నియమ నిబందనలను తుంగలోకి తొక్కి ఆయన అరెస్టు పట్ల వ్యవహరించిన తీరు చాలా శోఛనీయమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో 2 సంవత్సరాలు సుదీర్ఘ విచారణ జరిపిన సీఐడీ ఉన్న ఫలంగా రాత్రికి రాత్రి విజయవాడ నుంచి నంద్యాలకు వచ్చి చంద్రబాబు నాయుడుకు నోటీసులు ఇచ్చి సీఐడీ అదుపులోకి తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించిన సంబంధిత పోలీసు అధికారులపై తగిన చర్యలు తీసు కోవాలని కోరుతూ రాష్ట్రపతికి, ప్రధానికి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, గవర్నర్‌కు, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్ర పోలీసు శాఖ డీజీపీకి ఫిర్యాదు చేస్తున్నామన్నారు. ఫిర్యాదు పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో వి.ఎన్.పల్లె మండల నాయకులు భార్గవరెడ్డి, లక్కిరెడ్డి దివాకర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

నారా చంద్రబాబు భద్రతపై అభ్యర్థన

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన అవినీతి మచ్చలేని నారా చంద్రబాబు నాయుడుని, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైస్సార్ సిపి ప్రభుత్వం అధికారం తమ చేతుల్లో వుందనే అహంకారంతో, స్వార్థపూరిత కక్షలతో, కుటిల రాజకీయ కుట్రలు పన్ని, నిరాధారమైన నిందారోపణలతో మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి కటకటాల వెనుకకు నెట్టేందుకు భయంకరమైన కుట్ర పన్నారని, ఆంధ్రరాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు, రాష్ట్రంలో నేర కార్యకలాపాలు ప్రోత్సహి స్తున్న వైసిపి నాయకులు కార్యకర్తల ప్రవర్తన మరియు భారతదేశంలో ఒక జెడ్ ప్లస్ భద్రత కలిగిన వ్యక్తిని కరుడు గట్టిన తీవ్రవాదులు, నరహంతకులు ఖైదీలుగా వున్న రాజ మండ్రి సెంట్రల్ జైలులో సరైన సౌకర్యాలు లేకుండా మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడుని వుంచడం పలురకాల అనుమానా లను బలపరుస్తున్న నేపథ్యంలో రాష్ట్రపతి మురుము చొరవ తీసుకుని మా నాయకుడికి రక్షణ కల్పించాలని నందమూరి యువసేవ సమితి కడప జిల్లా ప్రొద్దుటూరు అధ్యక్షుడు గోమేధికం సుదర్శన్ ఒక ప్రకటన తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు రక్షణ ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత కాబట్టి ఈ సమస్య పై జోక్యం చేసుకుని ఆ జైలు ప్రాంగణంలో అత్యధిక భద్రతా బలగా లను ఏర్పాటుచేసి, ఆయన బస చేసిన పరిసరాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. కార్యక్రమంలో నందమూరి యువ సేవా సమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్,పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ కార్య దర్శి సి.సిద్ధయ్య,కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ బిసి సెల్ కార్యనిర్వా హక కార్యదర్శి సత్య సాయి సుబ్బరాజు, కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి గుర్రప్ప యాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వా హక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసేవా సమితి కార్యదర్శులు డా.మచ్చానాగభూషణం(అఖండ), సుబ్బరాయుడుపాల్గొన్నారు.

వినాయక విగ్రహాలను సందర్శించిన బంగారు రెడ్డి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని దాదాపు పది చోట్ల వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాధుని పూజా కార్యక్రమాలలో అన్నదాన కార్య క్రమాలలో ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పాల్గొన్నారు. గురువారం ఆరో వార్డు డ్రైవర్ కొట్టాలులో బంగారు రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో పలు ప్రాంతాల్లో అనేక చోట్ల వినాయక చవితిని పురస్కరించుకొని ప్రతిమలు ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో పూజించి అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పలుచోట్ల తనను ఆహ్వానించి ఈ భక్తిరస కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ టిడిపి కౌన్సిలర్ ఎర్రన్న, ప్రస్తుత వైయస్ ఆర్సీపీ కౌన్సిలర్ జయంతి, 32వవార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, 40 వార్డు కౌన్సిలర్ రావులకొల్లు అరుణ నాగేంద్ర, రెండో వార్డు వైఎస్ఆర్సిపి యువ నాయకుడు గుర్నాథ్ రెడ్డి 11వ వార్డు ఇంచార్జ్ కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి పదో వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, 24వ వార్డు కౌన్సిలర్ కమల్ భాష కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు కేశవ రెడ్డి, సుబ్బారాయుడు, ఎంఆర్పీఎస్ సుధాకర్ పాల్గొన్నారు.

గురజాడ అప్పారావు జయంతి వేడుకలు

బద్వేల్ సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

బద్వేలు అర్బన్ సెప్టెంబర్ 21 ప్రభాత వార్త మహాకవి గురజాడ అప్పారావు 1061వ జయంతి స్థానిక బద్వేల్ పట్టణంలో ఉన్న సుందరయ్య భవనం నందు గురువారం ఉదయం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పిం చడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షులు ఎద్దు రాహుల్ మాట్లాడుతూ... గురజాడ అప్పారావు విశాఖ జిల్లా ఎస్ రాయవరంలో మేనమామ ఇంట్లో 1862 సెప్టెంబర్ 21న వెంకట రామ దాసు కౌసల్యమ్మ దంపతులకు జన్మించారు 1882లో మెట్రిక్యు లేషన్ పూర్తిచేసి తర్వాత 1884లో ఎఫ్ఏ చేశాడు ఇదే సంవత్సరంలో ఎం ఆర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరాడు 1985లో అప్పారావు అప్పల నరసమ్మ గారిని వివాహం చేసుకున్నాడు వీరికి ముగ్గురు సంతానం ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు గురజాడ సమాజంలో జరుగుతున్న దురాచారాలను తన సాహిత్యం ద్వారా వెలిగితే చాటేవారు 1920 మొదటి శతాబ్ద కాలంలో ఆయన రచనలు నేటికీ ప్రజలు మన్నులు పొందుతున్నాయి అందులో ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం సాహితీ లోకంలో ఒక ప్రత్యేకత స్థానం ఉందన్నారు అతనికి కవి శేఖరుడు అన్న బిరుదు కూడా ఉంది నేటికీ వరకట్న వేధింపులు, స్త్రీలపై దురాగతాయి వంటివి జరుగుతూనే ఉన్నాయి వీటిలో మార్పు రావాలన్నారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎర్రం పల్లి అజయ్ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్ పట్టణ ఉపాధ్యక్షులు యు.ఆంజనేయులు ట్రెజరర్ పి.సురేంద్ర పట్టణ నాయకులు సిద్దయ్య సిఐటియు నాయకులు రాజగోపాల్ పాల్గొన్నారు

గురజాడ అప్పారావు ఘనంగా నివాళి

ఒంటిమిట్ట సెప్టెంబర్21 ప్రభాతవార్త:

గురజాడవెంకట ఆప్పారావు సామాజంలోని సాంఘీక దురాచారాలను రూపు మాపడానికి నిరంతర కృషిచేశారని యుటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు తెలిపారు. గురువారం మండలంలోని పెన్నపేరూరు ప్రాదమికోన్నత పాఠశాలలో గురజాడ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ సమాజాబివృద్ధికి ఆడుగు జాడ అన్నారు. ఆదునిక మహిళ బారత దేశ చరిత్రను పునర్మిస్తుందని మహిళలకు ఇవ్వవలసిన ప్రాదన్యాతను ఆనాడే తెలిపారన్నారు. బాల్యవివాహాలు, సతీ సహగమనం మెదలైన దూరాచారాలు రూపుమాపడానికి ఆయన శాయశక్తులా కృషి చేశారని తెలిపారు. ఆధేనిక తెలుగు బాష వ్యాప్తి కోరకు గిడుగు రామ్మూర్తి పంతులతో కలిసి ఆనాటి ప్రాచీన బాషా పండితులతో పోరాడారని తెలిపారు. గురజాడ వెంకట ఆప్పారావు రాసిన కన్యాశుల్క ం నాటకం ఆనాటి సాంఘీక సామాజిక పరిస్థితులకు ఆద్దం పట్టే విదంగా ఉందని, దిద్దుబాటు కథానిక పూర్ణమ్మ, కన్యక మెదలైన గేయాల ద్వారా మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు.గురజాడ రాసిన దేశ భక్తి గేయం ఆనాటి ప్రజల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించే విధంగా ఉన్నదని తెలిపారు. గురజాడ వారి రచనలు నేటి పరిస్థితులకు కూడా ఆన్వయించుకునే విధంగా ఉన్నయని, ప్రతి ఒక్కరూ గురజాడ ఆడుగుజాడల్లో నడిచి సమాజ పురోబివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్య క్రమంలో ప్రదానోపాద్యాయులు నారా యణరెడ్డి, ఉపాద్యాయులు మహబూబ్ ఖాన్, రెడ్డెయ్య,షీలాకుమారి, హెలెన్ మంజుల, ఆనురాధ, సుజన విద్యార్థులు పాల్గొన్నారు.

పురుషుల కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

వైవీయూ సెప్టెంబర్ 21,ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము ల వారు నిర్వహిస్తున్నటువంటి స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఈరోజు ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రధానాచా ర్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్నటువంటి పరిశుభ్ర భారతదేశం మనందరి కలగా మారాలని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మనమున్న ప్రదేశాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడంలో పాల్పడాలని సూచించారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై సావిత్రి మాట్లాడుతూ స్వచ్ఛత ప్రతిజ్ఞ ద్వారా ప్రతి ఒక్కరూ కూడా 100 గంటలు పరిశుభ్రత కార్యక్రమాలకు వినియోగించాలని అలాగే ప్రతి ఒక్కరు కూడా వారి ఇంటిలో అలాగే వారు ఉన్న ప్రదేశాలలో పరిశుభ్రత గురించి చేయాలని పరిశుభ్రత ప్రతిజ్ఞను విద్యార్థుల ద్వారా చేయిం చారు. డాక్టర్ ఎ నాగరాజు మాట్లాడుతూ పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలియజశారు. జంతు శాస్త్ర విభాగాధి పతి డాక్టర్ పి.రవిశేకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా పరిశుభ్రతలో భాగ స్వాములవ్వాలని పరిశుభ్రత ద్వారా మంచి ఆరోగ్యంతో పాటు వ్యక్తిగత సామాజిక బాధ్యతను తెలుసుకోవటానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ అధ్యాపకులు డాక్టర్ డి నాగేంద్రకుమార్ మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

మొదలైన పీజీ, లా పరీక్షలు

వైవీయూ సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

యోగివేమన విశ్వవిద్యాలయ పీజీ నాలుగో (చివరి) సెమిస్టరు పరీక్షలు మూడేళ్ల ఎల్.ఎల్.బి ,ఐదేళ్ల ఎల్.ఎల్.బి సెమిస్టర్ల పరీక్షలు గురువారం మొదలయ్యాయి. ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ , కులసచివులు ఆచార్య వై.పి వెంకటసుబ్బయ్య,క్యాంపస్ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య ఎస్ రఘునాథ్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డిలు విస్తృత తనిఖీ చేశారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఆర్ట్స్ బ్లాక్, సైన్స్ బ్లాక్, కామర్స్ , మేనేజ్మెంట్ బ్లాక్‌లో పోస్ట్ గ

కలికిరి ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర ఆరోగ్య బృందం

కలికిరి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

కలికిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను గురువారం కేంద్ర ఆరోగ్య బృందం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర రీసర్చ్ సెంటర్ సభ్యులు డా.శ్రీనివాసరావు, డీసీహెచ్ పాదాలు, అన్నమయ్య జిల్లా డీపీఎంవో డా.లోకవర్ధన్‌తో కలిసి కలికిరి సీహెచ్‌సీని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ చెక్‌లిస్ట్ ప్రకారం సీహెచ్‌సీలో క్యాజువాలిటీ, ఓపీ సేవలు, మాతా శిశు సేవలు, రేడియాలజీ విభాగంలో అందుతున్న సేవలు రోగులకు అందుతున్న సేవలపై కేంద్ర సభ్యులు ఆరా తీసి సమాచారాన్ని సేకరించారు. అలాగే సీహెచ్‌సీలో మంచినీటి సరఫరా, విద్యుత్తు సరఫరా, ఆయుర్వేద సేవలను పరిశీలించారు. పోస్టుమార్టం విభాగంలో అందుతున్న సేవలు, ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఉందా, లేదా అనే అంశాలపై ఆరా తీశారు. కలికిరి సీహెచ్‌సీలో సూపరింటెండెంట్ డా.వై.పవన్‌కుమార్ పర్యవేక్షణలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు సమకూర్చడంపై రోగులకు సకాలంలో వైద్య అధికారులు, సిబ్బంది అందిస్తున్న సేవలపై కేంద్ర ఆరోగ్య బృందం రోగులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డీపీఎంవో డా.లోకవర్ధన్, కలికిరి సీహెచ్‌సీ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వినాయక ప్రతిమల నిమజ్జనం

కలికిరి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

కలికిరి పంచాయతీలో గురువారం కలికిరి రామ్‌నగర్, అంకెంవారిపల్లి, మహల్, కూరాకుల్‌పల్లి గ్రామాల్లో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను గురువారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా విగ్రహాలను ట్రాక్టర్లలో డీజే, బల్లారి డ్రమ్స్‌తో ఊరేగిస్తూ భక్తులు పూజలు నిర్వహించారు. విగ్రహాల నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఎస్.కె.రహీముల్లా తమ సిబ్బందితో ప్రతిష్ట బందోబస్తు నిర్వహించడంతో నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి. బందోబస్తులో ఏఎస్సైలు మధుసూదనాచారి, మహబూబ్‌బాషా, హెడ్‌కానిస్టేబుళ్లు రాజేంద్ర ప్రసాద్, మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డును ధ్వంసం చేసి ఇళ్ళకు రోడ్డు లేకుండా చేశారు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

20ఏళ్ళు క్రితం ఏర్పాటుచేసిన మున్సిపల్ రోడ్డును ధ్వంసం చేసి ఇళ్ళకు రోడ్డులేకుండా చేస్తున్నారు. కొందరు రాజకీయ అండతో దేవలం వీధి విస్తరణ ప్రాంతానికి చెందిన పలువురు ఆరోపించారు. గురువారం ఉదయం రహదారిని కూల్చేందుకు స్థలం తమదిగా చెప్పుకొంటున్న వ్యక్తులు యత్నించారు. దీంతో ఈ ప్రాంతలో ఉన్న ప్రజలు అడ్డుకొన్నారు. ఈ ప్రాంతో సుమారు 30కుటుంబాలు 20ఏళ్ళు క్రితం సిసిరోడ్డు మున్సిపల్ అధికారులు వేసి పక్కనే మురుగునీటి కాలువను ఏర్పాటు చేశారన్నారు. ప్రసుత్తం ఈ కాలువను ఏసువర్ధన్‌రావు, రేవతి, గాయత్రి, నరేష్‌లు ధ్వంసం చేస్తున్నారు. దీనివల్ల మాకు దారి లేకపోవడమే కాకుండా మురుగునీరు కాలువ కూడా లేకుండా పోతోంది. రహదారి ధ్వంసం చేస్తున్నా సచివాలయ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. సంబందిత అధికారులు స్పందించి రోడ్డు ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఉండ్రాలయ్యకు వీడ్కోలు

ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

రామసముద్రం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

స్వామి వినాయక ప్రతిష్టించడం జరిగింది. పూజలుచేశాం..పలహారాలు ఆరగించాం..నూతన బట్టలు కట్టాం...చివరకు నీకు హారతులు ఇచ్చి జల్దిలో కలిపి వీడ్కోలు పలుకుతున్నామయ్యా...ఉండ్రాలయ్య అంటూ..రామసముద్రం మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో గురువారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. వినాయక చవితి పండగ ఐదురోజులు అయిన సందర్భంగా పలు పంచాయితీల్లోని గ్రామాల్లో వినాయకున్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. వినాయకుని నిమజ్జనంలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. మండలంలోని తిరుమలరెడ్డిపల్లె, మినికి గ్రామీణ ప్రాంతాల్లో వైభంగా వినాయకుని ఊరేగింపు నిర్వహించారు.భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలుజరగకుండా ఎస్ఐ చంద్రశేఖర్ గట్టిబందోబస్తు నిర్వహించారు. అనంతరం చెరువుల వద్దకు తీసుకెళ్లి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేశారు.

టిడిపిచే బెంగుళూరు బస్టాండులో అన్నదానం

మదనపల్లె, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రారంభించిన అన్నా క్యాంటిన్‌ను వైసిపి ప్రభుత్వం మూసివేయడం పట్ల ప్రజలందరికి గుర్తుచేస్తూ బెంగుళూరు బస్టాండులో తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేషాజహాన్‌బాషా ఆదేశాల మేరకు వారి తనయుడు జునైద్ అక్బరీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, టౌన్‌బ్యాంకు మాజీ ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, బాలస్వామి, నవీన్‌చౌదరి, నాగూరువల్లి, శంకర్‌నాయుడు, పూలకుంట్ల హరిబాబు, బాబి, రాజేష్, రెడ్డిబూ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

బాబుతో మేము సైతం...

8వరోజు కొనసాగిన దీక్షలు : సంఘీభావంగా దీక్షలో ముస్లింలు

మదనపల్లె, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

బాబుతో మేముసైతం అంటూ పట్టణ టిడిపి నాయకులు 8వరోజు గురువారం రిలేనిరాహారదీక్ష కార్యక్రమాన్ని కొనసాగించారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ నతనయులు నియోజకవర్గ యువనాయకులు దొమ్మలపాటి యశ్వీరాజ్, దొమ్మలపాటి చాణిక్యరాజ్‌ల ఆధ్వర్యంలో అన్నమయ్యసర్కిల్‌లో రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. వీరికి సంఘీభావంగా నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబునాయుడును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. బాబుకు మద్దతుగా మేముసైతం అన్న నినాదంతో నిరాహారదీక్ష చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నీలకంఠ, ఆంజినేయులు, పట్టణ మాజీ అధ్యక్షులు బండి సిద్దప్ప, నాయకులు ఎస్ఎం.రఫి, లతీఫ్, దాదు, మేకల రెడ్డిశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జయమ్మ పాల్గొన్నారు.

వెలుగుస్కూల్‌లో ఘనంగా ప్రపంచ అల్జీమర్స్‌డే

మదనపల్లె, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో గురువారం ప్రపంచ ఆల్జీమర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధిక, బి.కొత్తకోట మెడికల్ వైద్యాధికారి కిరణ్‌కుమార్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్జీమర్స్ వ్యాధి నాలుగు దశల్లో ఉంటుందని, అల్జీమర్స్ వ్యాధిలో మెదడు దెబ్బతినడం ప్రారంభ అవుతాయన్నారు. 65ఏళ్ళ పైబడిన వారిలన కనిపించే వ్యాధి అని జ్ఞాపకశక్తి మందగించడం దీని ముఖ్యలక్షణమన్నారు. ఈవ్యాధితో వ్యక్తిత్వ మార్పులకు గురవుతారని వారు తెలిపారు. శారీరకంగా, మానసికంగా తగ్గించుకోవడానికి వ్యాయామం ముఖ్యమన్నారు.కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్ వర్కర్ గీతా, సిబ్బంది పాల్గొన్నారు.

కవితా పితామహుడు గురజాడ

వాల్మీకిపురం, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః

అభ్యుదయ తెలుగు కవితా పితామహుడు మన గురజాడ అప్పారావు అని అన్నమయ్య జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరన్ అన్నారు. గురువారం మడలంలోని చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురజాడ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్ఎం రెడ్డెప్పరెడ్డి విద్యార్థులతో కలిసి గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రభుచరణ్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు 1862 సెప్టెంబరు 21 విశాఖపట్నం జిల్లాలో జన్మించారని చిన్న తనంలో పేదరికంతో ఇబ్బందులు పడుతూ చదవును కొనసాగించారన్నారు. ఉపాధ్యాయ వత్తిని స్వీకరించిన గురజాడ అంటరాని తనం , కన్యాశుల్కం, బాల్య వివాహం వంటి సాంఘిక దురాచారాలై తన రచనల ద్వారా పోరాటం చేసిన గొప్ప సాహితికారుడన్నారు. విద్యార్థులంతా గురజాడ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్‌బాబు, సరిత, లలిత, ఉమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దండువారిపల్లెలో ఉచిత పశువైద్య శిబిరం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం ఎద్దులవారిపల్లి పంచాయతీ దండువారిపల్లెలో పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా ఉచిత పశువైద్య శిబిరం ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, ములకలచెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్రలు ప్రారంభించారు. పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగయ్య, ఏడీ సుమిత్రా దేవి ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలలోని పశువులకు పలు రకాల వైద్య సేవలు అందించారు. పశువులకు డీ వార్మింగ్, గైనిక్ కేసులు, పశువులలో పొదుగు వాపు, ఎదకు రాని పశువులకు వైద్య సిబ్బంది చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువులకు సంక్రమించే వ్యాధులు వాటి నివారణ ఉపాయాలను రైతులకు అవగాహన కల్పించారు. పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపించి పశు వైద్య సిబ్బంది సలహాలు సూచనలు పాటించి పాల ఉత్పత్తి పెంచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల డా.సృజనశ్రీ, వైద్య సిబ్బంది శ్రీనివాసులు, సుకన్య, వెంకటరమణ, నాగార్జున, మంజుల, శివ తదితరులు పాల్గొన్నారు.

10 లీటర్లు సారా స్వాధీనం : ఒకరు అరెస్టు

కేవి.పల్లె, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః

మండలంలోని కురవపల్లె, వడ్డేపల్లె గ్రామాలలో దాడులు చేయగా అదే గ్రామానికి చెందిన కె.వెంకటరమణ వద్ద 10 లీటర్ల నాటుసారా కలిగి ఉండగా అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. ఈ దాడులలో పీలేరు ఎస్ఈబీ ఎస్సై లక్ష్మీ నరసయ్య, సుదాకర్, బాలకష్ణ, గంగా మహేశ్వరిలు పాల్గొన్నారు.

శాసన సభలో కొందరి సభ్యుల ప్రవర్తన సభ్య సమాజం తలదించుకునేలా ఉంది

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్

పీలేరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసన సభలో అధికార ప్రతిపక్ష పార్టీల సభ్యులు యొక్క తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అన్నారు. ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య సమరయోదులు ప్రాతినిధ్యం వహించిన అలాంటి శాసన సభలో నేడు దబ్బులతో ఓట్లు కొనుగోలు చేసిన నాయకులు ప్రజా సమస్యల ప్రజా ప్రయోజనాలు, రాష్ట్ర అభివద్ధిని పక్కన పెట్టి వారి యొక్క వ్యక్తిగత నాయకులు భజనలు చేసుకుంటూ వీధి రౌడీల్లా తొడలు కొట్టుకుంటూ మీసాలు మెలేస్తూ ఒకరిపై ఒకరు దుర్భాషలాడుకుంటూ వారు చేసిన రగడ ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. మేధావులు సైతం మనం ఇలాంటి వాళ్లను ఎన్నుకున్నది అని అసహ్యించుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇలాంటి వారిని శాసన సభ గేటు కూడా తాకనీయకుండా ప్రజలు గుణపాఠం చెబితే తప్ప వారికి బుద్ధి రాదన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో సమస్యలతో ప్రజలు విద్యార్థులు, యువత, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాల వారు సమస్యలపై నిరంతరం రోడ్డుపై కొచ్చి నిరసనలు తెలుపుతున్న వారి సమస్యలపై ఏనాడు అసెంబ్లీలో ఇంత మాత్రం చర్చ జరగలేదన్నారు. స్పీకర్ సైతం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా ఆస్థానానికి గౌరవం తెచ్చేలా ఉండాలని కోరారు.

ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడం

వాల్మీకిపురం, సెప్టెంబరు 21ప్రభాతవార్తః

రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో అధికారంలోకి రాబోయేది తెదేపా అయితే రాలిపోయే పార్టీ వైకాపా నేనని తెదేపా జాతీయ కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి అన్నారు. గురువారం ఆమె వాల్మీకిపురం మండలంలోని వాల్మీకిపురం, చింతపర్తి మంచూరు తదితర ప్రాంతాల్లో విస్తతంగా పర్యటించారు. ఇటీవల వివిధ కేసుల్లో ఇరుకున్న తెదేపా నాయకులు కుటుంబాలను ఆమె పరామర్శించారు. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు ఎవరూ భయపడవద్దని మీకు తమ కుటుంబం అండగా ఉంటుందన్నారు. మీ కష్టాన్ని మా కష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి కేసులుకు భయపడేది లేదన్నారు. ప్రజల కోసం నిత్యం శ్రమించే నాయకుడు నారా చంద్రబాబూ నాయుడుపై కేసులు నమోదుచేసి అరెస్టుచేయడం దారుణమైన చర్య అన్నారు. వైకాపా నాయకులు పోలీసులును అడ్డం పెట్టుకుని అమాయకులైన మా కార్యకర్తలపై పలు సెక్షన్లతో కేసులు నమోదుచేయడం హేయమైన చర్య అన్నారు. మనకు రాష్ట్రంలో అరాచక ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న నాలుగు గింజలను వండి పెట్టే వాడికంటే 40 గింజలు ఉత్పత్తి చేసి భవిష్యత్తును ముందుకు నడిపించే వాడే నాయకుడు అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు తెప్పించి అందరికి బ్రతుకుతెరువు చూపించడంలో సమర్ధుడు చంద్రబాబునాయుడు అని ఆమె కొనియాడారు. అనంతరం ఆమె మండలంలో 13 బాధిత కుటుంబాల ఇళ్లకు పోయి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచి మహిత, తెదేపా నాయకులు శేషురెడ్డి, ఆనంద, కష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, రమేష్, గాంధీపేట రమణ, సయ్యద్‌బాషా పాల్గొన్నారు.

బిసిలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

బిసిలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం సౌత్ ఇం డియా అధ్యక్షులుజబ్బల శ్రీనివాసులు తెలిపారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య, బీద మస్తాన్‌రావు, సంతోష్ లింగయ్యయాదవ్ లు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్ కల్పించి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, మహిళా బిల్లు రిజర్వేషన్ బిసిలకు ప్రత్యేకహోదా కల్పించాలని తెలిపారు. కర్నాటక, తెలంగాణ, కేరళ, తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున బిసిలు పాల్గొనడం జరిగిందన్నారు. బిసిలో చట్టసభల్లో రిజర్వేషన్ కల్పిం చేవరకు పోరాటాలు చేస్తా మన్నారు. బిసి విద్యార్థి యువజన సంఘం జాతీయ కార్యదర్వి కె.రామక్రిష్ణ, కురబసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిలేటి, తెలంగాణ కురబసంఘం కోఆర్డినేటర్ రాఘవేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వాల్మీకిపురం, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగామన కల్పించాలని అధికారులను ఉద్దేశించి ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో మండల స్థాయి అధికారులకు జగనన్న ఆరోగ్య సురక్ష పై ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన విద్యాధికారులు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అదికారులు ఉద్దేశించి ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి లో వలంటీర్లు సహకారంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకునేలా వారిలో అవగాహన తీసుకురావాలన్నారు. అలాగే గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు వలంటీర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, గహసారథులు, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అనారోగ్యంతో బాధపడే వారిని గుర్తించడం వారికి ఇంటి దగ్గరే వైద్యం అందించడమే ఈపథకం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారులు శ్రీవిద్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తులో మానవత్వం చూపిన ఆర్ఎస్ఐ

పీలేరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః

వినాయక నిమజ్జనాలు కనుల పండుగగా జరిగాయి. నిమజ్జనాలు తిలకించేందుకు భక్తులు తండోపదండాలుగా పీలేరు పట్టణంలోకి చేరుకున్నారు. కళాకారుల వేషదారణలు బాణా సంచా పేలుళ్లు డప్పు వాయిద్యాలతో పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. నిమజ్జనాలు తిలకించేందుకు ఓ కుటుంబం అక్కడికి చేరుకుని చూస్తూ నిమగ్నమైయ్యారు. ఓబుడ్డోడు తన కుటుంబం నుంచి దూరమై బిత్తర చూపులు చూపులు చూస్తూ భయాందోళనకు గురైయ్యాడు.అక్కడే బందోబస్తులో ఉన్న ఆర్ఎస్ఐ జాఫర్ గమనించి బుడ్డోడిని ఎత్తుకొని వారి కుటుంబ సభ్యులకు అప్పగించి మానవత్వం చాటుకున్నారు. ప్రేమగా ఎత్తుకున్న పోలీసు ప్రేమకు ముగ్ధుడైన బుడ్డోడు నేను పోలీసు వారి దగ్గరే ఉంటానని చెప్పడంతో అక్కడ ఉన్న భక్తులు బుడ్డోడి మాటలకు ఆకర్షితులు కావడం విశేషం.

ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ

గోపవరం,సెప్టంబర్ 21 ప్రభాతవార్త;

మండల ప్రత్యేకాదికారి డాక్టర్ మర్రిపాటి నాగరాజు, ఎంఏఓ అరవిందనాయక్‌లు కలసి గురువారం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనికీ చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ మండల రైతులకు నాణ్యమైన ఎరువులను అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.టివి మోహన్‌రాజా అనే ఎరువుల దుకాణంలోని రికార్డులను,ఎరువుల నాణ్యతను,లైసెన్సు వ్యాలిడిటీ, తూకానికి సంబందించిన వివరాలు, బిల్ బుక్స్,స్టాక్ రిజిస్టార్,ఇన్‌వాయిస్ వే బిల్స్,స్టాక్ వివరాలు,ఈపాస్ యంత్రం వివరాలు,అదే విదంగా ఎరువుల గడువు లాంటి తదితర అంశాలతో పాటు పురుగు మందు వివరాలను పరిశీలించామన్నారు.

ప్రజాస్వామ్యం అపహాస్యం

సిపిఐ జిల్లా కార్యదర్శి పి,ఎల్ నరశింహులు

రాయచోటి, సెప్టెంబర్ 21,ప్రభాత వార్త:

వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటి నుండి ముఖ్యమం త్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని, చట్టాలను అపహాస్యం చేస్తూ పాలన సాగిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పియల్ నరశింహులు విమర్శించారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి ఎన్జీఓ హోంలో గురువారం సిపిఐ ఆద్వర్యంలో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతల పట్ల, ప్రజా ఉద్యమాల పట్ల పోలీసుల అణచివేత చర్యలను నీరశిస్తూ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పియల్ నరశింహులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తమను ప్రశ్నించిన రాజకీయ పార్టీలపైన, ప్రజా సంఘాల నాయకులపైన, పోలీస్ యాక్ట్ పేరుతో నిర్బందం కొనసాగిస్తుందని విమర్శించారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీ నాయకుల చేతుల్లో కీలు బొమ్మలుగా మారారని ఆరోపించారు. చంద్రబాబు తప్పు చేసి ఉంటే చట్టబద్ధంగా విచారించి అరెస్టు చేయాలన్నారు. రాయలసీమలో ఉప చట్టం క్రింద అరెస్టు అయిన ఉద్యమకారులను, దేశభక్తులను విడుదల చేయాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు వైసిపికి బుద్ధి చెబుతారని అన్నారు. జగన్ ప్రభుత్వం పై పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కొట్టే చలపతి, చిన్నరెడ్డెపరెడ్డి,రెడ్డెయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకు లు నాగమణి రెడ్డి, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంభశివ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుమిత్రమ్మ, దలిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కోటేశ్వర రావు బంజార సంఘం నాయకులు శంకర్‌నాయక్, ముస్లిం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి షఫీర్ పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం కావాలని ప్రత్యేక పూజలు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ సీఎం తెదేపా జాతతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తిరిగి రాష్ట్రానికి సీఎం కావాలని తంబళ్లపల్లె శివాలయంలో టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మాజీ ఎంపీపీ నాగరత్న, రెడ్డప్ప, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, రామచంద్రారెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు నరసింహులు మల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మణి, ఉమాపతి స్వామి, మ్యూజికల్ శివ, శ్రీనివాసులు, మదన, ఆంజనేయులు స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో జైలుకు వెళ్లిన చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని త్వరలో మచ్చలేని నాయకుడిగా విడుదలై తిరిగి ఏపీకి సీఎంగా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చాలని కోరుతూ శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా వేరువేరు గ్రూపులుగా నిరసనలు

మదనపల్లె, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మదనపల్లె తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు రెండు గ్రూపులుగా ఏర్పడి నిరసనలు తెలుపుతున్నారు. అదే విధంగా జనసేన పార్టీలో కూడా నాయకులు మూడు గ్రూపులుగా మదనపల్లెలో నిరసనలు వ్యక్తం చేయడం జరుగుతోంది. గతవారం రోజులుగా మదనపల్లెలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ తనయులు యశ్వీరాజ్, చాణిక్యతేజ్‌లు అన్నమయ్య సర్కిల్‌లో చంద్రబాబుకు మద్దతుగా రిలేనిరాహారదీక్షలు చేపడుతున్నారు. వీరికి మద్దతుగా జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, మైఫోర్స్ మహేష్‌లు దీక్షల్లో పాల్గొంటున్నారు. ఇక మరో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తనయుడు జునైద్ అక్బరీ తన అనుచరులతో కలసి చంద్రబాబుకు మద్దతుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి టిడిపి వర్గీయుల్లో జునైద్

రక్తదానం మరొకరికి ప్రాణదానం

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

రక్తదానం మరొకరికి ప్రాణదానమని అన్ని దానాల్లో కెల్లా రక్తదానం ఎంతో గొప్పదని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ కొండయ్య, డీసీహెచ్‌ఎస్ డేవిడ్ సుకుమార్లు పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లెలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ముందుగా రూ.7కోట్లతో నిర్మించిన ఆసుపత్రి నూతన భవనాన్ని అన్ని విభాగాలను వారు పరిశీలించారు. ఎక్స్‌రే, ఈసీజీ గది, ఆపరేషన్ థియేటర్, రక్త నమూనాల గది, కాన్పులు గదులను పరిశీలించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 50 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రక్తదానం విషయంలో అపోహలు అవసరం లేదని ఆరోగ్యంగా ఉన్న వారు ఎవరైనా రక్తదానం చేయవచ్చన్నారు. రక్తాన్ని దానం చేస్తే ఇంకొకరికి ప్రాణాన్ని కాపాడిన వారమవుతారని చాలా మంది రక్తం దొరక్క ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి వారిని ఆదుకోవడమే మానవ లక్ష్యమన్నారు. అనంతరం ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డితో పాటు ఎంపీటీసీలు జగన్‌మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, యువత రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి, సహదేవరెడ్డిల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి సూపరింటెండెంట్ ధరణికుమార్, ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్లు విజయభాస్కర్, మహమ్మద్ రఫీ, గంగమ్మ ఆలయ చైర్మన్ సామల నరసింహారెడ్డి, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, ఎంపీటీసీ శంకర్ నాయుడు, ఉప సర్పంచ్‌లు రాజారెడ్డి, సంజీవరెడ్డి, వైద్యులు నవాజ్, నిసార్ అహ్మద్, జీసస్, భరత్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది రెడ్డికృష్ణరెడ్డి, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

దువ్వూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

మండలంలోని చౌకదుకాణ డీలర్లు మరియు ఎండీయూ వాహన ఆపరేటర్లు ప్రతి నెల 1వ తేదీన చౌకదుకాణాలకు సంబంధించిన బియ్యం, చక్కెర సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని మండల తహసీల్దార్ రమాకుమారి అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీలర్లు, ఎండీయూ ఆపరేటర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రేషన్ బియ్యం పంపిణీలో దువ్వూరు మండలం వెనకబడి ఉన్నట్లు రికార్డుల ద్వారా తెలుస్తోందని కావునా డీలర్లు, ఆపరేటర్లు 1వ తేదీనే వాటికి సంబంధించిన సరుకులను పంపిణీ చేయాలన్నారు. సరుకుల పంపిణీలో దువ్వూరు మండలం తక్కువ శాతం చూపించడం వల్ల పై అధికారులు సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశాలిచ్చారని వాటిని పాటించాలన్నారు. రేషన్ పంపిణీ వాహనాలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. కొన్ని చోట్ల వెళ్లడం లేదని తెలిపారు.సమావేశంలో డీటీ అబ్దుల్‌ఖాదర్,ఆర్ఐ జాన్సన్, డీలర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

– ఎంపీడీవో గంగయ్య

కలికిరి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో గంగయ్య పేర్కొన్నారు. గురువారం మర్రికుంటపల్లె పంచాయతీ సచివాలయంలో జగనన్న సురక్ష ఆరోగ్య కార్యక్రమానికి ఎంపీడీవో హాజరయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో హాజరై మాట్లాడుతూ వాలంటీర్లు, వైద్య సిబ్బంది, టీంలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి ఇంటిలో ఎవరైనా అనారోగ్యంతో ఉంటే వారిని గుర్తించాలన్నారు. అదే విధంగా పంచాయతీలలలో నిర్వహించే హెల్త్ క్యాంప్‌లకు రోగులు హాజరై వారికి ప్రత్యేక స్పెషలిస్టుల ద్వారా చికిత్సలు అందించాల్సిన బాధ్యత వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లపై ఉందన్నారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రజల వద్ద ఉన్న సెల్‌ఫోన్లలో జగనన్న ఆరోగ్య సురక్ష యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని ఎంపీడీవో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, ఎంఎల్‌హెచ్‌పీ షాహీదా, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్తలు సుమలత, ఖాదర్బతూ, మంజుల, వైసీపీ నాయకులు బాబురెడ్డి, మద్దిరాళ్ల మల్లికార్జున, పంచాయతీ వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

దువ్వూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

గర్భవతులు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల అప్పుడే తమ పిల్లల్లో మంచి ఎదుగుదల ఉంటుందని దువ్వూరు సెక్టార్ సూపర్‌వైజర్ వరలక్ష్మి అన్నారు. గురువారం దువ్వూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలలో భాగంగా గర్భవతులు,బాలింతలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మాట్లాడుతూ పౌష్టికాహార లోపం వల్ల కలిగే అనర్థాలు తెలిపారు. కిశోర బాలికల సమయంలో సరైన ఆహారం తీసుకోవడం వల్ల భవిష్యత్తులో గర్భవతులు అయినప్పుడు వారికి ఇబ్బందులు రావని చెప్పారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రభుత్వం ద్వారా శిక్షించబడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్యారీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

వేంపల్లె అభివృద్ధికి సహకరించండి

వేంపల్లె, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :

వేంపల్లె అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి కోరారు. వేంపల్లెలోని పలు ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించారు. రోడ్ల విస్తరణలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నుండి పరిహారం జమ చేశారన్నారు. అయినప్పటికీ ఇంకా కొందరు ఇళ్లు, ఇతర కట్టడాలను తొలగించకపోవడం తగదన్నారు. వీలైనంత త్వరగా నిర్మాణాలను తొలగించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ సిద్దారెడ్డి, ట్రాన్స్‌కో ఏడీ శ్రీకాంత్, తహశీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు అంతరాయానికి సహకరించాలి

– విద్యుత్తు శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ కుళాయప్ప

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

బద్వేలు మండల పరిధిలో శుక్రవారం 132/33 కేవీ నుంచి సెంచరీ ప్యానల్ కొరకు నూతనంగా 132కేవీ డీసీఏసీ లైన్ నిర్వహణ చేపడుతున్న కారణంగా బద్వేలు మండల పరిధిలోని బయనపల్లె, అబ్బుసాహెబ్‌పేట, కొండాపురం, చింతలచెరువు, ఉప్పతి వారిపల్లెలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్తుశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు కుళాయప్ప తెలిపారు. కావునా విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు అంతరాయానికి సహకరించాలని కోరారు. మధ్యాహ్నం 1నుంచి యథావిధిగా విద్యుత్తు సరఫరా కొనసాగుతుందన్నారు.

ఆధునిక భాష ఆద్యుడు మహాకవి గురజాడ

గాలివీడు, సెప్టెంబర్ 21(ప్రభాతవార్త):

ఆధునిక భాష ఆద్యుడు మహాకవి గురజాడ వెంకటఅప్పారావు అని ప్రధానోపాధ్యాయులు మొహిద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదునిక తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన రచనల్లో ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం ద్వారా బాల్యవివాహాలు వలన కలిగే నష్టాలను నాటకం ద్వారా ప్రదర్శనలు జరిగాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజధాని తరలింపు నిర్ణయం చారిత్రక తప్పిదం

వేంపల్లె, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :

రాజధాని తరలింపు నిర్ణయం చారిత్రక తప్పిదమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర రాజధాని అమరావతి రాష్ట్ర నడిబొడ్డున ఉంటూ అన్ని ప్రాంతాల వారికి అందుబాటులో ఉందన్నారు. గత 8ఏళ్లుగా అమరావతి నుండే పరిపాలన సాగుతోందన్నారు. రాష్ట్ర సివాలయ భవనం 100శాతం పూర్తయిందని, అక్కడ నుండే ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రధాన కార్యదర్శులు, అధికారులు పాలన సాగిస్తున్నారన్నారు. ఇప్పటికే రాజధాని కోసం రూ.10వేల కోట్లు ప్రజాధనాన్ని ఖర్చు చేశారని, సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజధానిని మార్చాలన్న నిర్ణయం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. రాజధానిని తరలించే నిర్ణయాన్ని జగన్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకుంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా దుష్ఫలితాలు చవిచూడక తప్పదన్నారు.

వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసిన టిడిపి నాయకులు

రాయచోటి ,సప్టంబర్21,ప్రభాత వార్త:

రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్ రవేష్ కుమార్‌రెడ్డి బొస్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతకం అక్కడ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల్లో భక్తి బావాలు పెంపొందాలని ఐకమత్యంతో కులమతాలకతీతంగా వండుగ జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్‌కుమార్‌రెడ్డి దుశ్శాలవతో ఆయనను సన్మానించి పుష్పగుచ్చం అందించారు. అలాగే టిటిడి పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమము చేశారు.

విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న దివ్యాంగ చిన్నారులు

వేంపల్లె, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :

వేంపల్లెలోని దివ్యాంగ చిన్నారులు గురువారం విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా గాండ్లవీధిలో ఉన్న వినాయకుడి విగ్రహాన్ని దివ్యాంగ చిన్నారుల మేరకు ఐఈఆర్టీలు యశోద, సుజాతలు, ఎంఈవో2 స్టాలిన్ ఐజాక్‌ల ఆధ్వర్యంలో చిన్నారులు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు, స్వీట్లు, బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేర్ టేకర్ సుజాత, దివ్యాంగ చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వినాయకునికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

పట్టణంలోని సిద్దవటం రోడ్డు ఎన్‌జీవో కాలనీ, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం 4వ రోడ్ల కూడలిలోని ఆర్య వైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో అలాగే శ్రీకోదండరామ స్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పలు వినాయక విగ్రహాలకు విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోదండ రామస్వామి దేవస్థానంలో గురువారం మధ్యాహ్నం సుమారు 500 మందికి అన్నప్రసాద కార్యక్రమాన్ని చలపాటి రవికుమార్ సతీమణి కృష్ణవేణి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేశారు. అలాగే నెల్లూరు రోడ్డులోని కొండారెడ్డివీధిలో వినాయకుని లడ్డు ప్రసాదాన్ని రూ.1.05లక్షలకు పెద్దిరెడ్డి బుజ్జమ్మ కుమారులు సునీల్‌కుమార్‌రెడ్డి, సుధీర్‌కుమార్‌రెడ్డిలు, వెండి కుంకుమ భరణిని రూ.45వేలకు బత్తలపల్లె వెంకట సుబ్బారెడ్డి, హుండీని రూ.8వేలకు కొండేటి భాస్కర్‌రెడ్డి, చెరకు గడెలను రూ.6500 ఎం.రామచంద్రారెడ్డిలు దక్కించుకున్నారు. వారికి ఉత్సవ కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, రామచంద్రారెడ్డితో పాటు పలువురు స్వామి వారి సన్నిధిలో శాలువా, పూలమాలలతో వారికి సత్కరించారు. శ్రీకృష్ణదేవరాయనగర్‌లో కాలనీ వాసుల సహకారంతో మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదం అందించారు.

వినాయకుని చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలి

తహశీల్దార్ ప్రైమంత్ కుమార్

రాయచోటి, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త:

వినాయకుడి చల్లని దీవెనలతో రాయచోటి ప్రజానికం సుఖ సంతోషాలతో పాడి పంటలతో వర్ధిల్లాలి అని రాయచోటి తాహశీల్దారు ప్రేమంత్ కుమార్ కోరారు. రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డులో యంయస్ఆర్ కాలనీలో కొలువుదీరిన వినాయక స్వామి వారిని గురువారం ఆయన డిటి నంద్యాల ఆంజనేయులతో కలసి సందర్శించారు. వీరికి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. అనంతరం యునిత్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మడితాటి శ్రీనివాసులు రెడ్డితో కలసి వారు ప్రారంభించారు. కార్యక్రమమంలో సాయి రెడ్డి, మహమ్మద్ అరమాటి జంగం రెడ్డి, నాగిరెడ్డి, రెడ్డి శేఖర్ రెడ్డి నరేంద్ర చారి, సూర్య ప్రకాశ్ రెడ్డి, రంజిత్ రాయల్, రెడ్డి యాదవ్, రామలింగా రెడ్డి, శివారెడ్డి, సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి త్రోబాల్ పోటీల్లో రన్నర్‌కు ఎంపికైన నీలకంఠాపావుపేట పాఠశాల విద్యార్థులు

రామాపురం,సప్టంబర్21,ప్రభాత వార్త:

నియోజకవర్గ స్థాయిలో జరిగిన అండర్14,మరియు 17 త్రోబాల్ పోటీలలో నీలకంఠాపావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు విద్యార్థులు ఎంపికైనట్లు పిడి నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. అండర్17కు ఎంపికైన వారు లక్ష్మణ్, హరీష్,కృష్ణబాబు,గణేష్, సుబ్బరామయ్య, అండర్ 14కు నాగచైతన్య, హర్షవర్ధన్,బాబు, సాగర్, భరత్ సుశాంత్,లు ఎంపికైనట్లు తెలిపారు.

24 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

రాయచోటి,సప్టంబర్21,ప్రభాత వార్త:

రాయచోటి ఐసిడియస్ డివిజన్ పరిధిలోని రాయచోటి లక్కిరెడ్డిపల్లె, పీలేరు, వాల్మీకిపురం, పరిధిలోని 24 మంది అర్హత కలిగిన అభ్యర్థులకు ఆర్డిఓ రంగస్వామి ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాయచోటి పట్టణం ఆర్డీఓ కార్యాలయంలో రాయచోటి 3, లక్కిరెడ్డిపల్లె2, పీలేరు 14, వాల్మీకిపురం5 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు జిల్లా శిశు సంక్షేమ సాధికారిక అధికారికిని ధనలక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమమంలో సిడిపీఓలు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం అభినందనీయం

ఎస్ఐ వెంకటశివకుమార్

గాలివీడు, సెప్టెంబర్ 21(ప్రభాతవార్త):

అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని గాలివీడు ఎస్ఐ వెంకటశివకుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద వినాయక మండపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తికితోడు సేవా కార్యక్రమాలను సమ్మిళితం చేస్తూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం ఆదర్శప్రాయం అన్నారు. అన్నదానంలో భక్తులకు ప్రసాదంతో పాటు అన్నార్తుల ఆకలిని తీర్చే ఆశ్రమాలుగా వినాయక మండపాలు నిలవడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అంజిరెడ్డి, వినాయక విగ్రహ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు ఉత్తమ సేవలందించాలి

గోపవరం,సెప్టంబర్ 21 ప్రభాతవార్త;

మండల ప్రజలకు ఆయా శాఖాదికారులు ఉత్తమ సేవలందించాలని ఎంఎస్ఓ నాగరాజ,ఈఓపిఆర్‌డి షేక్ హసీనాలు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమా వేశాలకు ప్రతి అదికారి తప్పని సరిగా హజరు కావాలన్నారు.అదే విదంగా కార్యదర్శులు పారిశుద్యం, మంచినీరు లాంటి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ఆర్హులందరికి పించన్ల అందుతున్నాయన్నారు.ఏవైనా సమస్యలు ఏర్పడితే వెంటనే తమకు తెలపాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో కార్యదర్శులు, హెచ్ఎంలు,పాల్గొన్నారు.

రాంప్రసాద్‌రెడ్డికి బెయిల్ రాకతో టిడిపి కార్యకర్తల సంబరాలు

రాయచోటి టౌన్,సప్టంబర్21,ప్రభాత వార్త:

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డికి గురువారం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో రాముడు అభిమానుల్లో సంబవాలు అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు.ఆగస్టు 4వ తేదీన పుంగనూరు, అంగళ్లల్లో జరిగిన సంఘటన కేసుల్లో టిడిపి రాయచోటి నియోజకవర్గ నాయకులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పై హత్యాయత్నం కేసు నమోదైన విషయం పాఠకులకు విధితమే బెయిల్ రావడంతో రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి వర్గీయులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలసి స్వీట్లు పంచి పెట్టుకొని పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. రాయచోటి యస్‌యన్ కాలనీలోని మండిపల్లె భవన్ ఎదుట రాంప్రసాద్ రెడ్డి వర్గీయులు ఆయన ప్లే కార్డులు చేత పట్టుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ స్వీట్లు పంచి పెట్టుకుని బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ప్రజల నుండి రాంప్రసాద్ రెడ్డికి రొజు రోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనేఅక్రమ కేసులు బనాయించినా చివరకు న్యాయస్థానంలో బెయిల్ రావడం జరిగిందన్నారు. తమకు తమ నాయకుడికి న్యాయస్థానం పై గౌరవం ఉందన్నారు. మేము దేవుడికి చేసిన పూజలు నేడు ఫలించాయన్నారు. తమ నాయకుడు అక్రమ కేసులకు భయవడదని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండే నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమమంలో రాముడు వర్గీయులు, టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆప్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం

రామాపురం,సప్టంబర్21,ప్రభాత వార్త:

లయన్స్ క్లబ్ ఆప్ రాయచోటి ఆధ్వర్యంలో డి. మహేంద్ర తన కుటుంభ సంక్షేమం కోసం గురువారం రామాపురం మండలం బండపల్లె ప్రేమాలయం ఆశ్రమమంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరిగిందని లయన్ అద్యక్షుడు పిఎన్ హరినాద్ తెలిపారు. అనంతరం దాత డి. మహేంద్ర మాట్లాడుతూ తన వంతుగా తన కుటుంభ సంక్షమం కోసం అన్నదానం చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తన వంతు సహకారాలు ఉంటాయని తెలిపారు.

జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే కవరేజీ చేయడానికి వెళ్లిన 9 మంది పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించారని జిల్లా ఎస్పీకి సమర్పించిన వినతిపత్రంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇసుక తరలిస్తున్న ప్రాంతంలో అనుమతులు లేవని స్వయానా స్థానిక రెవెన్యూ అధికారులు చెబుతున్న విషయాన్ని ఎస్పీ దృష్టికి జర్నలిస్టుల సంఘాల నేతలు రామసుబ్బారెడ్డి, కాటిబోయిన నారాయణ, శ్రీనాథ్‌రెడ్డిలు వివరించారు. ఫిర్యాదు దారుడు తన ఫిర్యాదు లో జర్నలిస్టు పని చేసే సంస్థలను నమోదు చేయకుండా స్థానిక ఎస్సై తిరుపాల్ నాయక్ అత్యుత్సాహంతో మీడియా సంస్థల పేర్లను కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చారని వారు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘాల నేతలు రామాంజనేయులురెడ్డి, నూర్‌బాషా, శివకేశవ రెడ్డి, సిద్దయ్య, సుబ్బారెడ్డి, రాజు, జర్నలిస్టులు బాలకృష్ణ, జయచంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, రఘునాతరెడ్డి, ఖదీర్, గఫార్, రహీం, జర్నలిస్టులు పాల్గొన్నారు.

వర్గీకరణ సాధించాలంటే రోడ్డుకెక్కాల్సిందే

పీలేరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:

ఈనెల 18 నుంచి 22 వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండు చేస్తూ ఎమ్మార్పీయస్ ,ఎంఎస్‌పీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరాహార దీక్ష శిబిరాలు నిర్వహిస్తున్నాము, పార్లమెంటు సమావేశాలు చివరిదశలో ఉన్నందున ఉద్యమం తీవ్రత దాల్చడం కోసం అన్న గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ రహదారుల దిగ్బంధం చేయాలని మంద కష్ణ మాదిగ పిలుపు మేరకు పట్టణం చిత్తూరు మార్గంలోని కర్నూలు చెన్నై జాతీయ రహదారిపై ఎంఎస్‌పీ పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పీ, అనుబంధ సంఘాలతో రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి కేఎన్ రాజు మాదిగ హాజరై రాస్తారోకోలో పాల్గొనడం జరిగింది. రహదారిపై ట్రాఫిక్ స్తంభించడంతో విషయం తెలుసుకున్న పీలేరు అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి తన సిబ్బందితో వచ్చి ఎమ్మార్పీయస్ నాయకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై నాయకులను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ సీనియర్ మహిళా నాయకురాలు స్వర్ణలత, నాయకులు గండికోట హుస్సేనయ్య, బీసీ నాయకులు, శివ,సుబ్బయ్య, మల్లికార్జున, చరన్, కిరణ్, ఫైరోజ్‌ఖాన్, ముత్తయి, రాము, రమణ, తదితరులు పాల్గొన్నారు.